


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 13-04-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 209 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రక్షణ రంగంలో దేశం అగ్రగామి

- దేశ ప్రజల రక్షణకు, శాంతి పరిరక్షణకు కృషి
- ఎక్స్‌పోకు హాజరైన మోదీ -- చెన్నైలో నిరసనలు
- స్వతంత్ర డిఫెన్స్ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తాం

చెన్నై: దేశ ప్రజలను, భూ భాగాన్ని కాపాడడానికి ఎంత నిబద్ధతతో పనిచేస్తున్నామో.. దేశంలో శాంతి పరిరక్షణకు కూడా అంతే నిబద్ధతతో పనిచేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆయన గురువారం తమిళనాడు రాజధాని చెన్నైలో జరుగుతున్న డిఫెన్స్ ఎక్స్‌పో-2018లో పాల్గొని ప్రసంగించారు. మన సాయుధ బలగాలకు తగిన పరికరాలు అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టంచేశారు. స్వతంత్ర డిఫెన్స్ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రక్షణ శాఖకు సంబంధించిన తయారీ అంశం ప్రభుత్వానికి చాలా ప్రత్యేకమైనదని మోదీ పేర్కొన్నారు.

తమ అవసరాలను చేరుకునేందుకు 110 కొత్త యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రక్రియ ప్రారంభించామని మోదీ వెల్లడించారు. ఇన్నోవేషన్ ఆఫ్ డిఫెన్స్ ఎక్సలెన్స్ పథకాన్నిప్రవేశపెట్టామని, దీంతో దేశ వ్యాప్తంగా డిఫెన్స్ ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటవుతాయని తెలిపారు. తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలో రెండు డిఫెన్స్ కారిడార్స్ ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ వెల్లడించారు. నాలుగేళ్లలో తాము 1.3బిలియన్ డాలర్ల విలువ చేసే 794 ఎగుమతి తరువాయి 2లో



# ప్రపంచ నంబర్‌వన్‌గా కిదాంబి శ్రీకాంత్

- భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు
- కామన్వెల్త్ క్రీడల్లో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో భారత్ విజేత
- 25 ఏళ్ల తర్వాత నూతన రికార్డు
- ధ్రువీకరించిన ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య



వార్త 8లో



# ప్రతీ ఒక్కరూ తెలుగులో మాట్లాడాలి

- ఏయూలో కల్పనా చావ్లా లేబరేటరీ ప్రారంభం
- శిలాఫలకం ఆవిష్కరణ
- కళాశాల రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు
- అనంతరం వేప మొక్కను నాటిన వెంకయ్య నాయుడు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏ.యూ. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా నిర్మించిన కల్పనా చావ్లా ప్రయోగశాలల సముదాయాన్ని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రారంభించారు.

సాయంత్రం ఏయూ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కళాశాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ఆచార్య నాగేశ్వర రావు ఉపరాష్ట్రపతికి వివరించారు. రూ 2 కోట్ల రూపాయల వ్యయంతో పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయు క్తంగా నాలుగు తరువాయి 7లో

## కామన్వెల్త్ గేమ్స్‌లో

# భారత రెజ్లర్ల పతకాల 'పట్టు'

సుశీల్‌కుమార్, రాహుల్ అవారే,





వార్త 8లో

# పీఎస్ఎల్‌వీ-సీ41 విజయవంతం

- నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలి
- శాస్త్రవేత్తలకు వైకాపా నేత జగన్ అభినందనలు
- ఆనందోత్సాహాల్లో శాస్త్రవేత్తలు



శ్రీహరికోట : పీఎస్ఎల్‌వీ సీ41 రాకెట్ ప్రయోగం విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోట రాకెట్ కేంద్రం నుంచి గురువారం వేకువ తరువాయి 2లో

# ప్రధాని చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పాలి



- ప్రధానిగా ఉన్న వ్యక్తి దీక్ష చేయడం చరిత్రలో లేదు
- రాజకీయ కారణాల వల్లే ప్రత్యేక హోదా ఇవ్వలేదు
- ఏపీ పోలీస్ టెక్ టవర్ ప్రారంభం
- ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భాజపా ద్రోహం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రధాని మోదీ చేసిన ద్రోహానికి గుణపాఠం తరువాయి 2లో




# ఏపీ ద్వితీయ ఇంటర్ ఫలితాలు విడుదల

- మొత్తం 73.33 శాతం ఉత్తీర్ణత నమోదు
- కృష్ణా జిల్లా 84 శాతంతో ప్రథమ స్థానం
- నెల్లూరు, గుంటూరు ద్వితీయ స్థానం -- బాలికలదే పైచేయి
- విడుదల చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావు



రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం రాజమహేంద్రవరంలో విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మొత్తం 73.33 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కృష్ణా జిల్లా 84 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 77 శాతం ఉత్తీర్ణతతో నెల్లూరు, 76 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ముందే చెప్పినట్లుగా ఈసారి రికార్డు సమయంలో ఫలితాలు విడుదల చేశామని మంత్రి గంటా తెలిపారు. మొత్తం 44 వెబ్‌సైట్లలో ఫలితాలు అందుబాటులో ఉంచినట్లు తరువాయి 2లో

# దేశవ్యాప్తంగా బీజేపీ ఎంపీల నిరసన దీక్షలు

**పార్లమెంటులో విపక్షాల తీరుకు నిరసనగా బిజెపి దీక్ష.. ప్రత్యేక హెూదా కోరుతూ వామపక్షాలు, టీడీపీ ధర్నాలు, దీక్షలు.. వామపక్షాల కొట్లాటలు**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా బీజేపీ ఎంపీలు దీక్షలకు దిగారు. పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల తీరును నిరసిస్తూ ప్రధాని మోదీ పిలుపు మేరకు దీక్షలు చేపట్టారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఈ నిరసన కార్యక్రమం కొనసాగుతోంది.

బిజీ షెడ్యూల్ వల్ల దీక్షకు హాజరుకాలేకపోతున్న మోదీ... ఉపవాసాన్ని పాటిస్తున్నారు. ఇటు బీజేపీ తరువాయి 2లో





# లక్షా 50 వేల గృహప్రవేశాలకు ప్రణాళిక సిద్ధం




విజయనగరం: ఈనెల 20వ తేదీనాటికి ఒక లక్షా 50వేల గృహప్రవేశాలకు ప్రణాళిక సిద్ధం చేశామని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు కాల్వ శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాజధాని నుంచి వివిధ జిల్లా కలక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఏడాది అక్టోబర్ 1 వతేదీన ప్రపంచ ఆవాసవ దినోత్సవంలో ఒక లక్ష గృహాలు, సంక్రాంతికి ఒక లక్షా 50వేల గృహాల ప్రవేశాలు జరిగాయని గుర్తు చేశారు. ఈ నెలలో 75 వేల గృహాలు పూర్తి చేయాలని నిర్ధేశించారు. వర్క్ ఇన్ఫర్లు, సహాయ ఇంజనీర్లు అప్రమత్తంగా ఉండి పనులు వేగవంతం చేయాలని సూచించారు. 2016-17, 1027-18 ఎన్టీర్, రూరల్ హౌసింగ్, అర్బన్ హౌసింగ్ తో పాటు 2018-19లో మంజూరైన గృహనిర్మాణాలు కూడా పూర్తిచేయాలని తెలిపారు. సరైన కారణాలు లేకుండా వెనుకబడిన విధంగా ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. 1979లో సంస్థ ఏర్పడిన తర్వాత చరిత్రలో లేనివిధంగా 3600కోట్ల రూపాలయలతో 3.15 లక్షల గృహాలు నిర్మించటం జరుగుతున్నాదని తెలపారు. ఈ కాన్ఫరెన్సులో రాజధాని నుంచి ఇంజనీర్ సి.హెచ్.మల్లిఖార్జునరావు, సమాచారశాఖ అదనపు సంచాలకులు ఎం.వి.కృపానంద్, విజయనగరం హౌసింగ్ సహాయ సంచాలకులు మార్గరేట్, ఇ.ఇ.లు రమణమూర్తి తారాచంద్, సమాచార శాఖ సహాయ సంచాలకులు డి.నాగర్జున్, డిపిఆర్ఓ పి.గోవిందరాజులు, మరియు డిఇఇ ఏఇలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు కాలనీలో వివాహితి మృతి

భీమునిపట్నం : స్థానిక బ్యాంకు కాలనీ లో గనివాడ. జానకి (25) నిన్న రాత్రి గుండె పోటు తో చనిపోయింది. ఈమే భర్త గనివాడ. అప్పలనాయుడు కొంత కాలం గా బ్యాంకు కాలనీ లో అద్దె ఇంటిలో నివసిస్తున్నారు. ఆయన స్థానిక కృష్ణ కాలనీ లో ఉన్న యోగా చైతన్య కాలేజి లో టీచర్ గా పనిచేస్తున్నాడు. రోజు లాగే అతను ఉదయం డ్యూటీ వెల్లాడు సాయంత్రం ఇంటికి ఎన్ని సారులు ఫోన్ చేసిన ఫోన్ తీయక పోవడం తో ఇంటికీ వెళ్ళి గా లోపల కి గడియ వేసి ఉడంతో తలుపులు విరగగొట్టి లోపలకి వెళ్లగా మంచం పై నుండి క్రింద పడి పొయి ఉడం తో వెంటే నె సంగివలస ఎన్.ఆర్.ఐ హాస్పటల్ కి తీసుకొని వెళ్లగా అప్పటికే చనిపోయినట్టు చెప్పారు. భీమిలి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా ప్రసాదరాజు

యలమంచిలి రూరల్ః

యలమంచిలి మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్ గా బిజెఎఎస్.ప్రసాదరాజు బాధ్య తలు చేపట్టారు. గత కమిషనర్ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా రాజాం మున్సి పల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.

కడప జిల్లా రాయ చోటి నుంచి ప్రసాదరాజు బదిలీపై యలమంచిలి వచ్చా రు. ఈ సందర్భంగా ఆయన బాధ్య తలు స్వీకరించి విలేకరులతో మాట్లాడారు.

**మొదటి పేజీ తరువాయి**

## పీఎస్ఎల్‌వీ-సీ41 విజయవంతం

జామున 4.04 గంటలకు రాకెట్ ప్రయోగం జరిగింది. 19.19 నిమిషాల తర్వాత రాకెట్ లక్ష్యాన్ని చేరుకుంది. నాలుగు దశల అనంతరం ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఐ ఉపగ్రహం నిర్ణయించిన సమయానికి విడిపోయి కక్ష్యలోకి ప్రవేశించింది. గతేడాది ఆగస్టు 31న పంపిన ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్ ఉపగ్రహం విఫలం కావడంతో దాని స్థానంలో గురువారం ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఐ ఉపగ్రహాన్ని పంపారు. ఇది విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు ఆనందం వ్యక్తం చేశారు. దేశీయ దిక్సూచి వ్యవస్థ కింద ఇప్పటికే 8 ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది.

వచ్చే 8 నెలల్లో 9 ప్రయోగాలు చేస్తామని ఇస్రో చైర్మన్ శివన్ తెలిపారు. జీఎస్ఎల్‌వీ మార్క్3 ద్వారా కమ్యునికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని , ఈ ఏడాది చివరిలో చంద్రయాన్-2 ప్రయోగం ఉంటుందని వివరించారు. దేశీయ నావిగేషన్ సేవల కోసం త్వరలోనే యాప్‌ను విడుదల చేస్తామని ఆయన తెలిపారు. యాప్‌డౌన్‌లోడ్ ద్వారా వాతావరణ హెచ్చరికలు మత్స్యకారులకు చేరనున్నాయని వివరించారు. విపత్తు నిర్వహణ, వాహనాల గమనాన్ని పరిశీలించేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం ద్వారా సముద్రంలో చేపలవేటకు వెళ్లే మత్స్యకారులకు చాలా ఉపయోగం కలగనుంది. ఈ ఉపగ్రహం వల్ల దృశ్య, వాయిస్ దిక్సూచి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల వైఎస్సాసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు తన తరపున అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఏపీ ద్వితీయ ఇంటర్ ఫలితాలు విడుదల

వెల్లడించారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉదయలక్ష్మి, అమలాపురం ఎంపీ రవీంద్రబాబు, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి తదితరులు ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఏపీ ద్వితీయ ఇంటర్‌లో బాలికలదే పైచేయి**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాయి. ఈసారి ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. కృష్ణా జిల్లాలో 85 శాతం మంది బాలికలు.. 83 బాలురు ఉత్తీర్ణత సాధించగా.. నెల్లూరులో 80 బాలికలు, 75 శాతం మంది బాలురు, గుంటూరులో 80 శాతం బాలికలు, 72 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో చివరి స్థానంలో నిలిచిన కడప జిల్లాలో కూడా బాలికలదే పైచేయిగా నిలిచింది. అక్కడ 67 శాతం మంది బాలికలు.. 61 శాతం మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో అయితే విజయనగరం జిల్లాలో 80శాతం మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు.

## రక్షణ రంగంలో దేశం అగ్రగామి

అనుమతులు ఇచ్చామన్నారు. ఎక్స్‌పోలో 500 భారతీయ కంపెనీలు, 150 విదేశీ కంపెనీలను చూడడం చాలా అద్భుతంగా ఉందని మోదీ అన్నారు.

**మోదీ పర్యటనకు నిరసనల సెగ**

సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ కేంద్రం కావేరీ జలాల నిర్వహణ బోర్డును ఏర్పాటు చేయలేదని తమిళులు ఆందోళన చేస్తున్నారు. చెన్నైలో మోదీ పర్యటన నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నగరంలో భద్రత కట్టుదిట్టం చేశారు. అయితే నిరసనకారులు విమానాశ్రయం నుంచి డిఫెన్స్ ఎక్స్‌పోకు వెళ్లే దారిలో నల్లజెండాలతో ప్రదర్శనలు చేపట్టారు. ఆందోళనల వల్ల నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో చెన్నై విమానాశ్రయంలో ఎయిర్‌ఫోర్స్ విమానంలో దిగిన మోదీ హెలికాప్టర్‌లో నేరుగా మల్లాపురంలో ఎక్స్‌పో జరుగుతున్న వేదిక వద్ద దిగారు. ఎక్కడా రోడ్డు మార్గంలో వెళ్లలేదు. ఆందోళనలు చేపట్టిన దాదాపు 200మంది నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ప్రధాని చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పాలి



చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అమరావతిలో ఏపీ పోలీస్ టెక్ టవర్‌ను ప్రారంభించిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు.

ప్రధాని మోదీ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. నేను ఎవరికీ భయపడే ప్రసక్తే లేదు. దేశం మొత్తం తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చింది. మనమంతా కలిసి మోదీపై పోరాటం చేయాలి. ఢిల్లీ వెళ్లి ఆందోళనలు చేయాలి.. రాష్ట్రంలో చేస్తే ఏమొస్తుంది. రాష్ట్రంలో బంద్‌లు, రాస్తారోకోలు చేస్తే రాష్ట్రానికే నష్టం. మన పోరాటాలు ప్రజల్ని చైతన్యం చేసే విధంగా ఉండాలి. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ప్రజలు చాలా చైతన్యం అయ్యారు.

ప్రధానిగా ఉన్న వ్యక్తి దీక్ష చేయడం దేశ చరిత్రలో లేదు. రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. రాజకీయ కారణాల వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు. మరికొన్ని రాష్ట్రాలను ఇప్పుడు రెచ్చగొడుతున్నారు.. దీని వల్ల వారే నష్టపోతారు. రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోతే కేంద్రంలో మోదీ ఆనందపడతారు. రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పార్టీలు మోదీ ఆనందపడేలా ప్రవర్తిస్తున్నాయి. అని చంద్రబాబు అన్నారు.

## దేశవ్యాప్తంగా బీజేపీ ఎంపీల నిరసన దీక్షలు

అధ్యక్షుడు అమిత్ షా కర్ణాటకలోని ధార్వాడ్‌లో దీక్షను చేపట్టారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నిరసనను చేపట్టామంటోంది బీజేపీ. పార్లమెంట్ జరగకుండా విపక్షాలు అడ్డుపడటం సిగ్గుచేటని... ప్రజాస్వామ్యంపై వారికి గౌరవం లేదని విమర్శించారు. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎంపీలు దీక్షలు చేపట్టారు. విశాఖలో ఎంపీ హరిబాబు, విజయవాడ లెనిన్ సెంటర్‌లో జీవీఎల్ నరసింహారావు, భీమవరంలో గోకరాజు గంగరాజులు నిరసనకు దిగారు. హైదరాబాద్‌లో ఎంపీ దత్తాత్రేయ దీక్ష చేస్తున్నారు. ఎంపీలకు మద్దతుగా ఈ ఆందోళనా కార్యక్రమాల్లో బీజేపీ కార్యకర్తలు కూడా భారీగా పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమైన ఈ నిరసన సాయంత్రం వరకు కొనసాగింది. విశాఖలో వామపక్షాలు, బిజెపి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రజల అభిమానాన్ని తాకట్టుపెట్టి ఆంధ్రాకు అన్యాయం చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని, ఇచ్చిన నిధులను రాష్ట్రం ఖర్చు చేయకుండా కుంటి సాకులు చెబుతుంటే ఆ విషయం గురించి ఎవరికీ తెలియదా అని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిరసన చేపట్టింది. ఈ దీక్షా శిబిరాన్ని ప్రారంభించినప్పుడే ముందుగానే తెలుగుదేశానికి మద్దతు తెలుపుతూ వామపక్షాలు సైతం పట్టుబడుతుంటే ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. కొంతసేపటికి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్యకర్తలను అరెస్టు చేశారు.

# బిజెపి నిరసన జాతికి సిగ్గుచేటు

### ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మ



విజయనగరం: పార్లమెంటు సమావేశాలు సక్రమంగా జరగకుండా పరోక్షంగా అన్నాడిఎంకె ఎం.పిలతో అడ్డుకున్న బిజెపి విపక్షాలకు నిరసనగా నిరసనదీక్ష చేయటం సిగ్గుచేటని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ పూసపాటి ప్రతాప్‌వర్మ అన్నారు. గురువారం కలక్టర్ కార్యలయం సమీపంలో ఉన్న జ్యోతిరాం పూలే విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలతో ఆయన చెవిలో పువ్వులు పెటుటకుని నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటును సక్రమంగా నడపవలసిన బాధ్యత..అధికారం కేంద్రప్రభుత్వంపై వుందని కానీ వారి అసమర్ధతను కప్పిబుచ్చుకోవడానికి నిరసన దీక్షలు చేయటం వింతగా వుందని ఎద్దేవా చేశారు. విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని సమావేశాల్లోకి రానీయకుండా చేసి అన్నాడిఎంకె ఎం.పిలను వాడుకుని సభలో రాద్ధాంతాలు ఏశారని వారిని ఎందుకు సస్పెండు చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గతంలో ప్రజాసమస్యలపై తమ పార్టీ అధినేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ దీక్షలకు దిగితే హేళనచేసిన బి.జెపి ఇప్పుడు వారు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి ఎవరి ప్రయోజనాలకు నిరసన చేస్తున్నారో స్పష్టపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ కన్వీనర్ టి.కోటేశ్వరరెడ్డి , జిల్లా ప్రతినిధి కె.దయానంద్, యువజన కార్యదర్శి ఆర్.లోవరాజు, సిటీ కన్వీనర్ ఎం.బి.అప్పారావు, పి.సురేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీర్ ఇళ్ళ నిర్మాణాలు తనిఖీ



విజయనగరం: విజయనగరం మండలంలోని సోనియానగర్, నెల్లిమర్ల మండలంలోని సారిపల్లిలో నిర్మిస్తున్న ఎన్టీఆర్ అర్బన్ గృహాలను గురువారం జిల్లా కలక్టర్ వివేక్‌యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకోసం నిర్మిస్తున్న ఈ ఇళ్ళు ప్రభుత్వం షేర్‌వాల్ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్నాదని తెలిపారు. తుఫానులు, భూకంపాలు,ప్రకృతి విపత్తుల నుంచి తట్టుకునే విధంగా ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించటం జరుగుతున్నాదని అన్నారు. నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. డిశంబర్‌లోగా వీటిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం గుర్ల మండలం గుజ్జింగవలస గ్రామంలో నీరు చెట్టు పథకం క్రింద చెరువుల్లో పూడికతీత పనులు పరిశీలించారు. ఎం.ఐ టాంకు తవ్వకం ద్వారా ఎంతమేరకు ఆయకట్టు పెరుతుతుందో అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి కుడి, వెనుక లైనింగ్ పనులు పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో గృహనిర్మాణ శాఖ, నీటిపారుదల శాఖ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకే దళితతేజం

### పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు



పరవాడ:దళితుల సమస్యలు తెలుసుకునేందుకే ప్రభుత్వం దళిత తేజం కార్యక్రమాన్ని చేపట్టిందని పెందుర్తి నియోజకవర్గ ఇన్ చార్జీ బండారు అప్పలనాయుడుఅన్నారు. గురువారము మండలంలోని గొర్లివానిపాలెం గ్రామంలోదళిత తేజం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టఅబివృద్ధి ఒక్క టిడిపితోనే సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్ర పభుత్వముప్రవేశపెట్టిన పదకాలు అన్నింటినలబ్ధిదార్లు అందరూ సద్వనియోగముపరిచికోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమం లో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు,సర్పంచ్ గొర్లి కనకారావు, ఎంపిటిసిసభ్యులుడాక్టర్ గొర్లిశ్రీనువాసురావు, తెలుగు యువత అద్యక్షులు గొర్లిగోపి,మండలపార్టిప్రెసిడెంట్ బొండా సన్నిదేముడు,అనకాపల్లిమార్కెటింగ్ కమిటిడైరెక్టర్ కూండ్రపు శ్రీరామూర్తి, ఇందలకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి 60 రోజుల పాదయాత్ర

కొయ్యూరు : పాడేరు డివిజన్‌లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా బిజెపి పార్టీ 60 రోజుల పాదయాత్ర మండలంలో శనివారం మంప నుండి ప్రారంభిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు కాకారాపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు. మన్యం సమస్యలకు ముందడుగు అనే కార్యక్రమం ద్వారా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. శనివారం మంప అల్లూరి పార్కులో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించి మంపలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పాదయాత్ర మొదటి రోజు రాష్ట్ర మాజీ దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్సీ మాధవ్‌లు ముఖ్య అతిధిలుగా హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర గిరిజన మోర్చ నేత లోకులగాంధీ ఆధ్వర్యంలో 60 రోజుల పాదయాత్రను మంపలో మొదలుపెట్టి రేవళ్లు, కించవానిపాలెం మీదుగా పెదవలస నుండిగూడెంకొత్తవీధి మండలం మీదుగా చింతపల్లి, పెదవలస నుండి జికెవీధి మండలం మీదుగా చింతపల్లి, జి.మాడుగుల నుండి పాడేరుకి ఎనిమిది రోజుల ముందు చేరుకుంటామని, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రణాళికలు చేస్తామని, మండలంలోని డౌనూరు మీదుగా కొయ్యూరుకు చేరుకొని భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 60 రోజుల్లో చేపట్టే పాదయాత్రకు తెలంగాణా నుండి గుజరాత్ నుండి పార్టీ శ్రేణులు హాజరవుతారన్నారు. ఒక్కొక్క మండలంలో రాష్ట్ర స్థాయి నాయకులు, కేంద్ర నాయకులు కూడా పాల్గనేలా ప్రణాళికలు చేసినట్లు చెప్పారు. కావున శనివారం పార్టీ కార్యకర్తలు అందరూ వచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విఆర్‌ఎలు దీక్షలు

రావికమతం : విఆర్‌ఎలకు 010 పద్దుపై జీతాలు చెల్లింపు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ పోస్టుల భర్తీ, విఆర్‌ఒ, అటెండర్,వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్, తదితర ప్రమోషన్స్ అమలు, కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని కోరుతూ రావికమతం మండలం విఆర్‌ఒల సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా విఆర్‌ఒలు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు 2014 ఫిబ్రవరి వరకు 010 పద్దు కింద జీతాలు చెల్లించేవారన్నారు. కానీ జీతాలు రూ.3వేల నుండి రూ.6వేలు పెరిగిన సందర్భంలో 010 పద్దు ద్వారా కాకుండా బడ్జెట్ కంట్రోల్‌లోకి జీతాలు చెల్లింపు మార్చారన్నారపు. దీని వల్ల ప్రతి నెల జీతాలు సక్రమంగా అందడం లేదన్నారు. కావున వెంటనే 010 పద్దు ద్వారా ప్రతీ నెల జీతాలు చెల్లించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాల్సి కోరుతున్నామన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్‌ఎలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐకెఎస్ ఆవిర్భావ దినోత్సవం

రోలుగుంట : అఖిలభారత్ కిసాన్ సభ(ఏఐకెఎస్) ఆవిర్భవ దినోత్సవం రోలుగుంట మండలం శరభవరంలో ఘనంగా నిర్వహించారు.

ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నూకునాయుడు జెండా ఆవిష్కరించారు. ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోలిరెడ్డి గంగాభవానీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతంలో 20వ శతాబంలోనే రైతు సంఘం నిర్మాణం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో లెనిన్‌ప్రసాద్, పాంగి వెంకట్రావు, కె.లక్ష్మి, భూలక్ష్మి, కొలుకుల వెంకటరమణ, మచ్చా అప్పారావు, తొల్లలతీత, నిమ్మ సింహాచలం, సుంకర లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల నిరసన

భీముని పట్నం తగరపువలస జంక్షన్ లో జగన్ పిలుపు మేరకు వైకాపా వినూత్నంగా కళ్ళకు నలుపు రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈసీ సభ్యులు శ్రీకాంత్, వైకాపా రూరల్ అధ్యక్షులు అక్కరమాని వెంకట్రావు, బోని బంగారు నాయుడు, జివిఎంసి 4వ వార్డు అధ్యక్షుడు గాదె రోషిరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు, జీరు.వెంకటరెడ్డి, వెంకటేష్, అల్లిపిల్లి నరసింగ రావు, వాసుపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## సదరన్ దృవపత్రాల ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలను వినియోగించుకోవాలి

గొలుగొండః దివ్యాంగులు సదరన్ దృవపత్రాల ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలను వినియోగించుకోవాలని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మండలంలో వెలుగు కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన సదరన్ దృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులంతా ఈ దృవపత్రాల ఆధారంగా ప్రభుత్వం అందజేసే బస్సు, రైలు ప్రయాణ రాయితీ సౌకర్యాలను పొందాలన్నారు. గతంలో ఈ సర్టిఫికెట్లు పొందాలంటే విశాఖపట్టణం వెళ్లాల్సి వచ్చేదని, మంత్రి అయ్యన్న చొరవతో సదరన్ శిబిరాన్ని నర్సీపట్నంలో ఏర్పాచేసి దివ్యాంగుల ఇబ్బందిని తగ్గించారన్నారు. దృవపత్రాలు పొందినవారికి త్వరలో వికలాంగ పింఛన్లు మంజూరు అయ్యేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, ఏపియం రమణకుమారి, నర్సీపట్నం ఏరియా కోఆర్డినేటరు పి.రమణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సుర్ల బాబ్జి, టీడీపీ మండల యూత్ అధ్యక్షులు బెల్లపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

### బిజెపి ఎంపి, ఎంఎల్ఏలను అరెస్టు చేయాలి

విశాఖపట్నం : ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి ఎంపీలు చేస్తున్న ద్రోహ దీక్షలను వ్యతిరేకించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ కార్యదర్శి గంగారావు ఒక ప్రకటనలో కోరారు. గురువారం బిజెపి చేపట్టిన దీక్షకు వ్యతిరేకంగా సిపిఐ నాయకత్వంలో ర్యాలీగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు వస్తున్న తరుణంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని దాడులుచేసి, పైగా పోలీసులు చేత అరెస్టులు కూడ చేయించడం దుర్మార్గమని అన్నారు. దీనిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని, సిపిఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..

ప్రశాంతంగా ఉన్న నగరంలో అశాంతి సృష్టించాలని, విశాఖ నగరంలో ఉన్మాదంతో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఘర్షణలు వాతవరణం తీసుకురావాలని చూస్తున్నారు. ఇందులో బాగంగానే గతంలో సిపిఐ (ఎం) కార్యాలయంపై బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు దాడులు చేశారు, ఇప్పుడు నిరసన కార్యక్రామనికి వస్తున్న సిపిఐ కార్యకర్తలుపై దాడులు చేశారు. స్వయాన ఎంపి, ఎంఎల్ఎల సమక్షంలోనే సిపిఐ నాయకులపై ఆర్ఎస్ఎస్, బిజెపి కార్యకర్తలు దాడులు చేస్తుంటే పోలీసులు మాత్రం సిపిఐ వారినే అరెస్టు చేయడం బట్టి వీరివైఖరి అర్ధమవుతోంది. పోలీసులు కూడా బిజెపికి తొత్తులుగా మారారని చెప్పక తప్పదు. ఎంపి హరిబాబును, ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు తదితరులందరిని అరెస్టు చేయాలని గంగారావు డిమాండ్ చేశారు.

సిపిఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని, బిజెపి చేతనైతే ప్రత్యేకహోదా కోసం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయించాలని లేకుంటే ప్రత్యక్ష పోరాటం చేయాలి తప్ప పోరాటలు చేసేవారిపై దాడులుకు దిగడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిమ్‌సర్ ఆస్పత్రి లో లాప్రోస్కోపీ శస్త్రచికిత్సావిభాగం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్ ) ఆస్పత్రిలో లాప్రోస్కోపీ శస్త్రచికిత్సా విభాగాన్ని గురువారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ ప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి. రావు సంయుక్తంగా ప్రారంభించారు. జిమ్‌సర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వస్తున్న మహిళల సంఖ్య పెరుగుతూ ఉండటంతో సురక్షతవిధానంలో లాప్రోస్కోపీ శస్త్ర చికిత్సలను నామమాత్రపు రుసుముతో నిర్వహించడానికి విభాగాన్ని ప్రారంభించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు.జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు మాట్లాడుతూ స్త్రీలలో ఉదరకోశ సంబంధ శస్త్రచికిత్సలకు లాప్రోస్కోపీ సురక్షితమైనదిగా ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైనదన్నారు.దీనిద్వారా స్త్రీలు శస్త్రచికిత్స అనంతరం త్వరితగతిని కోలుకోగలరన్నారు.

కార్యక్రమంలో జిమ్‌సర్ గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ టి.రాధ, పలువురు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

### చారిత్రాత్మక ప్రాంతంగా అల్లూరి సమాధి

గొలుగొండ : స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, గంటందొర సమాధులను చారిత్రాత్మక ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. కేడిపేట అల్లూరి సమాధుల వద్ద మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. రాష్ట్ర పరిపాలనా విభాగం కార్యదర్శి(ఇన్‌చార్జ్) శ్రీకాంత్ నాగులపల్లి నుంచి ఆదేశాలు అందాయి. అల్లూరి పోరాటాలు, ఆయన సంచరించిన ప్రాంతాలపై 2011లో పురావస్తుశాఖ అధ్యయనం చేసింది. అయితే అప్పటిలో ఖచ్చితమైన సమాచారం లేకపోవడంతో తర్వాత మళ్లీ అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇప్పుడు ప్రభుత్వం జివొ విడుదల చేసింది. ఈ జివో ప్రకారం అల్లూరి, గంటందొర పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన ప్రాంతాలు, కేడిపేటలోని సర్వే నెంబరు 120-3-బిలో, 129-3లో 1.28 ఎకరాల్లో మ్యూజియం ఏర్పాటు చేయనున్నారు.

## ఇంటర్ పూర్తి చేసిన వారికి గీతంలో ప్రత్యేక కోర్సులు



సాగర్‌నగర్ : ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్ధులకు ఒక్క ఇంజనీరింగులోనే కాక ఇతరత్రా విద్యా అవకాశాలను కల్పిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ కోర్సులను అందిస్తోంది. ఇంటర్మీడియట్ ఫలితాలు గరువారం తేది: 12-04-2018 న వెలువడిన నేపథ్యంలో ఇంటర్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల వివరాలను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

**ఇంటర్ తరువాత న్యాయవిద్యా కోర్సులు:**

న్యాయవాద వృత్తిలో ప్రవేశం చాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా న్యాయవాద వృత్తిని స్వీకరించాలనుకునే వారికి ఇంటర్ ప్రధాన అర్హతగా స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2018 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

**ఇంటర్ తరువాత బిబిఎ, బికామ్ కోర్సులు**

అలాగే ఇంటర్ తరువాత కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి చూపే వారి కోసం అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2018 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.

**సివిల్ సర్వీస్ శిక్షణతో బిఎ కోర్సు:**

వీటితో పాటు సివిల్ సర్వీస్ లక్ష్యంగా ఎంచుకునే విద్యార్ధులకు బిఎ సోషల్ సైన్స్ కోర్సును గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిస్తున్నారు.సివిల్ సర్వీస్ తో పాటు వివిద పోటీ పరీక్షలకు సన్నధం అయ్యే విధంగా బిఎ విద్యార్ధులకు మార్గదర్శకం చేస్తున్నారు.

**బైపిసి,ఎంపిసి విద్యార్ధులకు బిఎస్సీ, బిసిఎ, బిఇఎమ్ కోర్సులు:**

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్ధులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

అలాగే ఎంపిసి విద్యార్ధులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

**గీతం లో ఉచితంగా ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సు :**

ఇంటర్మీడియట్‌లో ఎంపిసి లేదా బైపిసి సబ్జెక్టులలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్ధులకు ఉచితంగా ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సు నిర్వహిస్తున్నారు.జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష "గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ - 2018" లో లభించే ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్ధులకు ప్రముఖ ఔషధ తయారీ పరిశ్రమ లారెస్ ల్యాబ్స్ వార్షిక ఫీజును చెల్లించడంతో పాటు, సంవత్సరానికి 50 వేల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేయనుంది. ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సు లో భాగంగా ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్, ఫిజికల్ మరియు అనలటికల్ కెమిస్ట్రీ అంశాలను కెమికల్ ఇంజనీరింగ్‌లో కీలకమైన సబ్జెక్టులతో పాటు బిజినెస్ కమ్యూనికేషన్ ఇంగ్లీష్, మేనేజ్‌మెంట్ అంశాలను బోధిస్తారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి మేనేజ్‌మెంట్ నిపుణతతో పాటు కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ లోని కీలక సబ్జెక్టులపై పట్టు లభిస్తుంది.

**బాలికలకు బిఎస్సీ నర్సింగ్ కోర్సు :**

తక్షణం ఉపాధిని అందించే విధంగా కార్పొరేట్ ఆసుపత్రిలలో డిమాండ్ గల బిఎస్సీ నర్సింగ్ కోర్సును గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తోంది.ఇంటర్‌లో బైపిసి 45 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన బాలికలు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించాల్సిందిగా సూచించారు.ఈ కోర్సులలో ప్రవేశం పొందగోరే వారు అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.

## వన్ టౌన్‌లో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక టౌన్‌హల్ లోని 24వ వారు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, కడుపులో కణితలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. వన్‌టౌన్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.కంటి పరిక్షల అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్లను ఉచితంగా చేయిడం, ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేస్తామన్నారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 150 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ఉమమహేశ్వరావు, ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ల శ్రీనివాసు,లేళ్ళ కోటేశ్వర రావు, దేవారెడ్డి, దొడ్డి రమణ, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, పాండు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ హాకీ శిక్షణ శిబిరానికి యలమంచిలి క్రీడాకారులు

యలమంచిలి రూరల్ : జాతీయ జూనియర్ హాకీ శిక్షణా శిబిరానికి యలమంచిలికి ఐదుగురు మహిళా క్రీడాకారులు ఎంపికయ్యారు కర్నూలు జిల్లా నంద్యాలలో ఈ నెల 17వరకూ నిర్వహించ జూనియర్ హాకీ క్రీడాకారుల ప్రత్యేక శిక్షణ కార్య క్రమంలో వీరు పాల్గంటారని హాకీ సంఘం ప్రతినిధులు తెలిపారు. వీరికి ఈ శిబిరంలో హాకీ ఆటలో కీలకమైన మెళకువలు నేర్పు తారన్నారు. ఎంపికైన వారిలో ఎల్.భవానీ, ఎల్.మేరీ, కె.ధనలక్ష్మి, పిలక్ష్మి, కృప ఉన్నారు

## సెజ్ కాలనీలో దళితతేజం తెలుగుదేశం



అచ్యుతాపురం: దళితుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. గురువారం సెజ్ కాలనీ (దిబ్బపాలెం)లో నిర్వహించిన దళిత తేజం తెలుగుదేశం కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. దళితులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందా లన్నారు. దళితుల వివాహానికి ప్రభుత్వం రూ.40వేలు మంజూరు చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనువాసరావు, ఎఎమ్‌సి ఛైర్మన్ ధూళి రంగనాయకులు, టీడీపీ నాయకులు దేశంశెట్టి శంకరరావు, బైలపూడి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో నిషేధిత గుట్కా నిల్వలపై విజిలెన్స్ దాడులు

### ఒక వ్యాన్ తో పాటుగా 20 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న అధికారులు





విశాఖపట్నం : అనకాపల్లి లో నిషేధిత గుట్కా నిల్వలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు గురువారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పీ సి.ఎం నాయుడు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అనకాపల్లి గూడ్స్ షెడ్ సమిపం నాగవంశీ ల వీధి లో చిక్కాల రామకృష్ణ 24 ఒరిష నుండి పెద్ద ఎత్తున్న గుట్కా లను తెప్పించి అనకాపల్లి వద్ద ఒక గుడౌన్ లో నిల్వచేసి వివిద ప్రాంతంలో విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి .కొటేశ్వరావు అదేశాల మేరకు దాడులు నిర్వహించమన్నారు. ఈదాడుల్లో గుట్కాలను దిగుమతి చేస్తున్న ఒక వ్యాన్ తో పాటుగా 20 లక్షల విలువగల గుట్కా నిల్వలను స్వాదీనం చేసుకున్నామని అన్నారు. నిషేదిత గుట్కా ప్యాకెట్లను ఇతర రాష్ట్రాలనుండి తెప్పించి నగరంలో వ్యాపారం చేస్తున్న రామకృష్ణ పై కేసు నమోదు చేసామన్నారు. ఈదాడుల్లో సి.ఐ మల్లికార్జునరావు, ఎస్.ఐ రమేష్ తోపాటుగా ఆహర బద్రత అదికారి కొటేశ్వరావు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.3,400 కోట్లతో 3 లక్షల 15వేల గృహాల నిర్మాణం

- జూన్ మాసానికి 5 లక్షల గృహాలు లక్ష్యం
- నిర్మాణాలు వేగవంతం చేయాలి - వ్యవసాయ పనులు మొదలు కాకముందే పూర్తవ్వాలి
- సమాచారశాఖ సమన్వయంతో ప్రచారం- వారం రోజుల్లో చెల్లింపు ఇబ్బందులు లేకుండా చేస్తాం
- గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు



విశాఖపట్నం: జూన్ నెలనాటికి 5 లక్షల గృహాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో గృహ నిర్మాణశాఖలో పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్రంలో అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాలపై క్షుణ్ణంగా సమీక్షించారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం రూ.3,400 కోట్లతో 3లక్షల 15వేల గృహాల నిర్మాణం చేసి రికార్డు సాధించినందుకు ఆయన సిబ్బందిని అభినందించారు. మరింత అంకితభావంతో పనిచేస్తే 5 లక్షల గృహాల నిర్మాణం సాధించవచ్చన్నారు.

మనకున్న పరిమితులను, లక్ష్యాలను బేరీజు వేసుకుని సముచితమైన, సమయానుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, సామూహిక గృహ నిర్మాణలపై ప్రజలలో అవగాహన కల్గించాలన్నారు. నిరుపేదలకు సౌకర్యవంతమైన పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చామని, వాటిని విజయగాధలుగా ప్రచురించి ప్రభుత్వ పథకాలను మరింతమంరది వినియోగించుకునేలా చూడాలని గృహ నిర్మాణ జిల్లా పి.డి., జిల్లాలు గృహ నిర్మాణంలో గత రెండు సంవత్సరాలుగా వెనుకబడి వున్నాయని, దానికి గల కారణాలను విశ్లేషించుకోవాలన్నారు.

ప్రజల కనీస అవసరమైన గూడును కల్పించడంలో విశేషమైన విజయాలు సాధిస్తున్నప్పటికీ ప్రచార లోపం వల్ల ప్రజల్లో అవగాహన కొరవడుతున్నదని చెప్పారు.

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రాజెక్టు డైరెక్టరు హరిజన, గిరిజన గృహ నిర్మాణాలకు రవాణా ఖర్చుల నిమిత్తం అదనపు చెల్లింపులు మంజూరు చేయాలని కోరారు. మారుమూల వున్న గిరిజన, హరిజన గ్రామాలకు నిర్మాణ సామగ్రిని రవాణా చేసేందుకు ఎంతో శ్రమపడుతున్నట్లు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మారుమూల గిరిజనులకు నిర్మాణసామగ్రిని రవాణాచేసేందుకు ఎంతో శ్రమపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి గృహ నిర్మాణశాఖ చీఫ్ ఇంజనీరు సిహెచ్.మల్లికార్జునరావు, ఎంవి.కృష్ణానంద్, జె.డి.పి.కిరణ్‌కుమార్, ఎంజియస్.ప్రసాద్, జె.డి.ఎం.బాలగంగాధర తిలక్, ఈఈలు టి.రమేష్, బి.శ్రీనివాస్, కూర్మనాయుడు, జిల్లాలోని ఏఇ, డిఇలు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
బొబ్బిలి-సాలూరు విద్యుద్దీకరణ పని
(1) ఇ-టెండరు ప్రకటన సంఖ్య. WAT/TRD/85/17-18, తేదీ. 10.04.2018
పని పేరు: వాల్తేరు డివిజన్‌లోని RV లైన్ను యొక్క బొబ్బిలి-సాలూరు మధ్యన రైల్వే ట్రాక్ విద్యుద్దీకరణ.
టెండరు విలువ: ₹ 48,47,123.80, బయానా: ₹ 96,950/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-.
పని పూర్తి చేయు కాలం: అంగీకార లెటరు తేదీ నుండి 45 రోజులు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.05.2018న 1500 గంటలకు
OHE మోడిఫికేషన్ పనులు
(2) ఇ-టెండరు ప్రకటన సంఖ్య. WAT/TRD/03/17-18, తేదీ. 10.04.2018
పని పేరు: వాల్తేరు డివిజన్‌లోని నెల్లిమర్ల స్టేషన్ యార్డు రీమోడలింగ్‌నకు సంభందించిన OHE మోడిఫికేషన్ పనులు.
టెండరు విలువ: ₹ 75,75,553.24, బయానా: ₹ 1,51,520/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,800/-.
పని పూర్తి చేయు కాలం: అంగీకార లెటరు తేదీ నుండి 10 నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 22.05.2018న 1500 గంటలకు
ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), విశాఖపట్నం.
PR-27/J/18-19

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# అంగన్వాడీ వేతనాలు పెంచేందుకు కృషి

## - బయోమెట్రిక్ ఖచ్చితంగా వేయాల్సిందే
## - ఐసిడిఎస్ ఆర్‌జెడి విద్యావతి


ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పెందుర్తి : అంగన్వాడీలకు రూ.18వేల కనీస వేతనం ఇస్తేనే బయోమెట్రిక్ హాజరు వేస్తామని అంగన్వాడీ అసోసియేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విద్యావతికి వినతిపత్రం ఇచ్చారు.

దీనికి ఆమె స్పందిస్తూ వేతనాలు పెంచుతామని, దీనికి అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.

బయోమెట్రిక్ హాజరు ఖచ్చితంగా వేయాలని ఆమె ఆదేశించారు. వినతిని పిడి చిన్మయిదేవి సమక్షంలో అందజేయడం జరిగింది.

వినతిపత్రం ఇచ్చిన వారిలో అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, ప్రాజెక్టు అధ్యక్షులు వెంకటలక్ష్మి, నాయకులు కామేశ్వరి, జిల్లా అద్యక్షులు ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

## తాహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఏల ధర్నా



అచ్యుతాపురం: గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాల పెంపు జీవో విడుదల చేయాలని, బయో మెట్రిక్ నుండి మినహాయించాలని అనకాపల్లి విఆర్‌ఏల డివిజన్ ఆధ్యక్షులు పలివెల వెంకటరావు డిమాండ్ చేసారు. గురువారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపి విఆర్‌ఏల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలో విఆర్‌ఏలు తమ డిమాండ్‌ల సాదనకై దర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విఆర్‌ఏల వేతనం 6,450 రూపాయల నుండి 10,500 రూపాయలకు పెంచాలని, రిక్రూట్‌మెంట్ విఆర్‌ఏలను పర్మినెంట్ చేయాలని, నామినీ విఆర్‌ఏలను విఆర్‌ఏలుగా గుర్తించాలని, ప్రమోసన్‌లో రిజర్వేషన్ శాతం పెంచాలని, పెన్సన్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. తమ డిమాండ్‌ల సాదనకోసం దశల వారీగా ఆందోలనా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు కూండ్రపు సోమునాయుడు, విఆర్‌ఏలు రాము, కట్టా శ్రీను, సిహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారూపై అరోపణలు తగదు

### విలేకర్ల సమావేశంలో ఎంపీపీ మాసవరపు

పరవాడ: స్దానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తిపై అశావర్కర్లు చేస్తున్న అరోపణలు నిజముకాదు అని పరవాడ ఎంపిపిమాసవరపుఅప్పల నాయుడు అన్నారు. గురువారముమండల పరిషత్ కార్యాలయంలోఏర్పాటుచేసిన విలేఖర్లు సమావేశంలో అయనమాట్లడుతూ ఇటీవల నియోజక వర్గంలో అశాకార్యకర్తలు తమ సమస్యలును వివరించడానికి వచ్చిన అశాలుపై బండారుఅనుచితవ్యాక్యలు చేసారని లేనిపోని అరోపణలుచేయడం సరికాదని అన్నారు.ఇటీవలఅశాసమస్యలు పైప్రభుత్వం కమిటి వేసిందని త్వరలో ఆ కమిటికీ నేనుకూడాఅశాసమస్యలు న్యాయపరమైనవి అనిసిఫార్సుచేస్తానని చెప్పిన బండారుపై మండల ఐద్వానేత, సిఐటియు నాయకులు దానికిభిన్నంగా లేనిపోని అరోపణలుచేస్తూ, వాల్ పోస్టర్లు అంటించడము సరికాదున్నారు.ఈవిషయం పైమండల టిడిపినాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి లేనిపోని అరోపణలుచేస్తేతెలుగుదేశంపార్టిగాని,తెలుగుదేశంపార్టినాయకులు గానిచూస్తూఊరుకునేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలటిడిపిప్రెసిడెంట్ బొండా సన్నిదేముడు, మండల తెలుగుయువత అద్యక్షులు గొర్లిగోపి, అనకాపల్లి మార్కెటింగ్ కమిటిడైరక్టర్ శ్రీరామూర్తి, పైలబుజ్జి, కలపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం



భీమునిపట్నం : గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యమయిన సంఘటన స్థానిక భీమిలి లో చోటుచేసుకుంది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం గురువారం ఉదయం సుమారు 75 ఏళ్ళు గల గుర్తు తెలియని వృద్దుడు జోనల్ కార్యాలయం వద్ద ఉన్న సంగతి తెలుసుకుని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. మృతుడు ఏవిధంగా చనిపాయారో వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడు తెలుపు షర్టు, సిమెంట్ ఫేంటు వేసుకుని ఉన్నారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రత్యేక హోదా కోసం కొనసాగుతున్న దీక్షలు


దీక్షల్లో కూర్చున్న వైసిపి నాయకులు

నర్సీపట్నం : ప్రత్యేక హోదా కోసం వైసిపి ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పెట్ల ఉమాశంకరగణేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎంతో అవసరమన్నారు. హోదా కోసం వైసిపి ఎంపిలు చేస్తున్న త్యాగాలు చారిత్రాత్మకనీయమన్నారు. ఎంపిల మద్దతుగా దీక్షలను కొనసాగిస్తున్నామన్నారు. వైయస్.జగన్ తోనే హోదా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామ కృష్ణ, వివిధ మండలాల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.


ప్రత్యేక హోదాపై ఢిల్లీలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు చేస్తున్న దీక్షకు మద్దతుగా గురువారం తూర్పు నియోజకవర్గంలో 1,6,8,18 వార్డుల నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష 6వరోజు ఇసుకతోట జంక్షన్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో వున్న బీజేపీ, రాష్ట్రంలో వున్న టీడీపీ వలన మన రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చి కేంద్రం తన హామీ నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగ్గ ఆదినారాయణ, సత్తి వరదారెడ్డి, వారాధి శ్రీదేవి, సత్యాల సాగరిక, శిరీష, మదులత, కాకరరాజు, వెంకట్, రామ్మోహన్‌రావు, రాజు, సుమిత్ర, రవణారెడ్డి, పీలా జోషిల, రవి, రాజేష్, కమల్, ఆనంద్, కళ, మేరీ, రాధ, కృష్ణవేణి, బూసు వరలక్ష్మి, బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాఖపట్నం: ఐదుగురు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలు ఈనెల 14వతేదీన బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ నున్నట్లు అన్నారు. రామాటాకీస్ అంబేద్కర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బొడ్డు కల్యాణరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ వైస్ ఛాన్సలర్, యుపీయస్‌సి సభ్యులు కె.ఎస్.చలం హాజరవుతారన్నారు. ఉదయం 7గంటలకు డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తామని అన్నారు. సాయంత్రం 4గంటలకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో అక్కడ నుండి అంబేద్కర్ భవన్ వరకు జయంతి ఉత్సవ ర్యాలీగా వచ్చి అనం తరం సభ నిర్వహించడం జరుగు తుందన్నారు. విశిష్ట అతిధిగా డిఐజి సిహెచ్.శ్రీకాంత్ పాల్గొం టారని అన్నారు. ఈ సమావేశంలో సుభాష్ చంద్రబోస్, కొప్పుల వెంకటరావు, కె.పరదేశినాయుడు, తాడి కాంతారావు, కండు బాలకృష్ణ, ప్రకాశరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### అతివేగంతో విద్యుత్ స్తంభాన్ని

## ఢీ కొట్టిన బ్రాండిక్స్ బస్సు

### 23 మంది మహిళా కార్మికులకు తీవ్రగాయాలు



అచ్యుతాపురం: బ్రాండిక్స్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస రక్షణ కరువైంది. బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులు ప్రయాణం చేస్తున్న బస్సులు ప్రమాదాలకు గురైఅందులో ప్రయాణం చేస్తున్న కార్మికులకు గాయపడినా పట్టించుకున్న నాధుడే లేడు. గాయపడ్డ కార్మికులకు తూతూ మంత్రంగా చికిత్స చేయించి ఇంటికి పంపిస్తున్నారు. దీనిపై పరిశ్రమ యాజమాన్యంగాని, బస్సుల యాజ మాన్యం గాని, పోలీసులుగాని పట్టించి కోవడంలేదు. బైక్-బైక్ డీకొని చిన్న ప్రమాదం జరిగితే కేసులు నమోదు చేసే పోలీసులు 23 మంది మహిళా కార్మికులకు తీవ్రంగా గాయాలైనా సరే ప్రమాదానికి కారణమైన గౌతమ్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. బుదవారం రాత్రి బ్రాండిక్స్ పరిశ్రమ నుండి మహిళా కార్మికులను తీసుకువెల్తున్న గౌతమ్ ట్రావల్స్ బస్సు బ్రాండిక్స్ సమీపంలో అతివేగంతో వెళ్తూ విధ్యుత్ స్థంబాన్ని డీకొట్టింది.

దీంతో బస్సులో ఉన్న ప్రభ (4 నెలల గర్భిణి) అనే మహిళా ఉద్యోగిని తీవ్ర గాయాల పాలవడంతో అనకాపల్లి ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మహిళా కార్మికులు బస్సులో గర్భిణి ఉన్నదని, మెల్లగా నడపమని చెబుతున్నప్పటికీ డ్రైవర్ మాట వినకుండా



ప్రమాదానికి గురి చేసాడని గాయపడిన మహిళా కార్మికులు వాపో యారు. ఇప్పటికైనా పోలీ సులు స్పందించి 23 మంది మహిళా కార్మికులు ప్రమాదానికి కారణమైన బ్రాండిక్స్ బస్సుల యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఆరు అంతర్జాతీయ మెడల్స్ సాధించిన చిన్నారి




విశాఖపట్నం : క్రీడారంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని క్రీడాకారులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని విశాఖజిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్, కోచ్, చిన్నారి తండ్రి ఎం.లోకేశ్వర రావు అన్నారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విశాఖ చిన్నారి అంతర్జాతీయ చదరంగ పోటీలలో ఆరు మెడల్స్ సాధించిన సందర్భంగా విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆసియా దేశాల పోటీలలో గాజువాకకు చెందిన మూగి సాహితీవర్షిణి భారతదేశం తరపున 12 సంవత్సరాల వయస్సు కేటగిరీలో పాల్గొని అయిదు బంగారు, ఒక బ్రాంజ్ మెడల్స్‌ను గెలుచుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, వీసీడీ కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భీమిలి జూనియర్ కాలేజీ కు ఇంటర్ లో 75 శాతం

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 203 మంది విద్యార్థులు హాజరు కాగా 153 మంది పాస్ అయ్యారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమా రాణి తెలిపారు. ఎం.పి.సి.లో అక్రమాని చిన్నాకి 863 మార్కులు ,బై.పి.సి.లో జరజాను.దివ్యకి 871 మార్కులు , సి.ఈ.సి.లో ఎం.లక్ష్మి కి 837 మార్కులు,హెచ్.ఈ.సి.లో కాసరపు. నవీన్ కి 609 మార్కులు,వచ్చాయని ఆమె అన్నారు.

**డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది**

యానాం దరియాలతిప్పకు చెందిన సంగాడి క్రిష్ణా, S/o. సంగాడి గోవరాజు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ సివై 04 20080000281 బ్యాడ్జినెంబర్ 30/వైఐఎన్ఎం/009 పడిపోయాయి. ఈ నెల 6వ తేదీన దరియాలతిప్ప నుంచి యానాం వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది ఇవి ఎవరికైనా దొరికినయెడలా ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

సంగాడి కృష్ణా
S/o. సంగాడి గోవరాజు
డోర్ నెం: 5-6-058,
దరియాలతిప్ప
యానాం.
సెల్ నెంబర్ :7095473457

## టీడీపీ హైకమాండ్ గుర్తించాలి : గండి బాబ్జి



సబ్బవరం: టీడీపీ హైకమాండ్ గుర్తించాలి అని గండి బాబ్జి సబ్బవరంలో అన్నారు. మండల కేంద్రానికి అతి చేరువలోఉన్న సాయినగర్ కాలనీలో అనకాపల్లి రూట్‌లో దుర్గా ప్రసాద్ కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి క్యాంపస్ కార్యాలయాన్ని ప్రారం భించారు. మూడు మండలాల నుండి కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వైసీపీని వదిలి టీడీపీ పార్టీలో చేరానన్నారు. అయినా పెందుర్తి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే బండారుని గుర్తించలేదన్నారు. ఏ సమయం లోను నన్ను పార్టీ



కార్యకలాపంలోను కలుపుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో హైకమాండ్ గుర్తించి పార్టీ టికెట్ ఇవ్వాలని కోరారు. ఇంతవరకు టీడీపీలో ఉన్నానని, ఇకముందు కూడా వుంటానని అన్నారు. మొన్న ఈ మధ్య పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఎలాగైనా హైకమాండ్ టీడీపీ టికెట్ ఇస్తే 2019 ఎన్నికలలో పోటీ చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో మూడు మండలాల నుండి నాయకులు చొప్పా నాగరాజు, కర్రి బంగారునాయుడు, ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు, కన్నూరు వెంకటరమణ, పైల రమణ, గండి రవి, సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, కర్రిబాబు, ఎర్రా శ్రీను, మండల దేముడుబాబు, బొండా కల్యాణ్, గొర్లె సోమునాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**In the Hon'ble Court of the III Addl. Junior Civil Judge**
**At : Visakhapatnam**
**O.S.93/2016**

**Between:**
**State Bank of Hyderabad, Merged in S.B.I**
**(Retail Assets & Small Enterprises Credit Center)**
**Sri Nagar, Visakhapatnam,**
**Rep.by its Chief Manager ...Plaintiff**
**And**
**Sri.Boddeti Srinu ...Defendant**

**NOTICE**

**To,**
**THE DEFENDANT:**
**Sri.Boddeti Srinu, S/o.B.Raju,**
**aged about 30 years,**
**R/at: 45-2-60/21, Akkayyapalem,**
**Rama Chandra Nagar, Visakhapatnam.**

Please take notice that the above named plaintiff has instituted the suit against you, for recovery of suit amount and with subsequent interest and costs other reliefs and suit stands posted to **27-04-2018** for your appearance. You are hereby required to appear before the Hon'ble court either in person or throught duly instructed Advocate on **27-04-2018 at 10.30 A.M** above court to answer all material questions failing which the suit will be heard and determined in your absence exparte as per law.

(By order of the Hon'ble Court)

**K.SANKAR,**
**Advocate**
**NGGO's Colony,**
**Akkayyapalem,**
**Visakhapatnam.**
**Cell: 9848955228**

# యుగపురుషులను ఆదర్శంగా తీసుకోవాలి : రాధమ్మ

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




అమలాపురం : అనాతవరం టి.సావరంలో మండల ప్రజా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ (ఈ) నెలలో జన్మించిన యుగపురుషులు బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు విత్తనాల శ్రీనుబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాధమ్మ సేవా కార్యక్రమాలు కోనసీమ అంతటా నిర్వహిస్తుండటం అభినందించదగ్గ విషయమని, మీ బాటలో మేము కూడా నడుచుకుంటామని అన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.కృష్ణ ప్రసాద్ ఎమర్జెన్సీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాధమ్మ హాజరై మాట్లాడుతూ పూలే - జగ్జీవన్‌రామ్, అంబేద్కర్‌ల జీవిత విశేషాలు, విద్యార్ధులలో మానసిక వికాసం - విద్య, తల్లిదండ్రుల పాత్రలపై అవగాహన కల్పించారు.

అనంతరం పాఠశాల పూర్వ విద్యార్ధులు సత్తాల నాగరాజు, దంగేటి బాల శ్రీనులను దుశ్శాలువా, పూలమాలలు, పుష్ప గుచ్ఛాలతో రాధమ్మ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ సిహెచ్.నాగలక్ష్మి, ఎంపిటిసి జి.తాతబ్బాయి, టిడిపి గ్రామ కమిటీ ఛైర్మన్ కె.శివబాబు, మాజీ ఎంపిటిసి పలివెల రాధాకృష్ణ, కె.గంగాధర్, డి.త్రినాధరావు, నడింపల్లి సత్యనారాయణరాజు, ఎస్ఎంసి వైస్‌ఛైర్మన్ షేక్ మొయినుద్దీన్ గౌస్, ప్రధానోపాధ్యాయులు విత్తనాల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన మంత్రి గంటా



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి గంటా.శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల తో శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం కుటుంబసభ్యులతో కలిసి మనుమని అన్నాప్రాసన, నామకరణం చేసారు. మంత్రి గంటాకు ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితుల వేదాశీస్సులు అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌మీడియేట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో

# ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ







విశాఖపట్నం : గురువారం సాయంత్రం విడుదలచేసిన ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఫిట్జీ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణులయినారు.

గౌరీ ప్రత్యూష 983/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, 981/1000 మార్కులతో నైమిష ద్వితీయ స్థానంలో, ఆయూషి విద్యాంత 980/1000 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 95 శాతం పైగా 135 మంది, 90 శాతంపైన 313 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. పరీక్షకు హాజరయిన 461 మంది విద్యార్థులకు 438 మంది 'ఎ' గ్రేడుఽ పొందారు. ఫిట్జీ విశాఖపట్నం సెంటర్ నుంచి 99.6 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా సెంటర్ హెడ్ బి. గురునాథ్ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

# మూడు క్రీడా ప్రాజెక్టులకు కేంద్రం అంగీకారం

## మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరి రాష్ట్రంలోని పుదుచ్చేరి కారియకల్, మాహీ, యానాం ప్రాంతాలలో మూడు క్రీడా ప్రాజెక్టులకు కేంద్రం అంగీకారం తెలిపిందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో కేంద్ర క్రీడాశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బట్నాకర్‌తో భేటీ అయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రానికి మొత్తం ఏడు ప్రాజెక్టులు కేంద్ర పరిశీలనలో ఉండగా ప్రధానమైన మూడు ప్రాజెక్టులకు అంగీకారం తెలిపారన్నారు. పుదుచ్చేరిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు ఖేల్ ఇండియా పథకంలో రూ. 50 కోట్లు కేటాయించారు. ఉప్పలం క్రీడాప్రాంగణంలో 400 మీటర్లు సింథటిక్ ట్రాక్‌కు రూ. 7.50 కోట్లు, యానాం నియోజకవర్గంలోని గిరియంపేట, సావిత్రినగర్ క్రీడామైదానాల అభివృద్ధికి రూ. 6.80 కోట్లకు సంబంధించి ప్రాజెక్టు ఇచ్చేందుకు కేంద్ర అంగీకారం తెలిపిందన్నారు. ప్రతిపాదనలను కేంద్ర క్రీడా శాఖమంత్రి, కార్యదర్శిలకు పుదుచ్చేరి ప్రభుత్వం తరుపున అందచేసామన్నారు. వీటికీ సంబంధించి అతి త్వరలోనే జివోలు విడుదలచేసి నిధులను కేటియించనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించి యుపీలు సమర్పించిన అనంతరం పరిశీలన చేయనున్నారన్నారు. యానాం మెట్టకూరులో గల జవహర్ నవోదయ విద్యాయలయలో క్రీడామైదనం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు. నవోదయలో రెండు ప్రధాన క్రీడలు ఇద్దరు కోచ్‌లను కావలసిన సౌకర్యాలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు. దేశంలోని తోలిసారిగా నవోదయకు సాయ్ నుంచి ఇవ్వడం ఇదే ప్రథమం అన్నారు. అనంతరం పలుశాఖల కార్యదర్శులతో సమావేశం కానున్నామన్నారు.

# నిత్య అన్నదన పధకానికి రూ.లక్ష విరాళము

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని సజ్జాపురం గ్రామానికి చెందిన శ్రీ నెల్లూరి.విశ్వనాధం కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించారు. అనంతరం వేదపండితుల దివ్య ఆశీస్సులు అనంతరం ఆయన రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి ప్రతీ సంవత్సరం జనవరి 10వ తేదీన అన్నదానం జరిపించవలెనని రూ.1,00,116/- విరాళముగా అందజేశారు.

# ఎస్సీ, బిసీ ఐక్యవేదిక జయంతిని జయప్రదంచేయాలి

యానాం : భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 127వ జయంతి, మహాత్మా జ్యోతిరావు పూలే 191వ జయంతిలను ఎస్సీబిసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్నారని దీనిని జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ఓల్డేజ్ హోంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులు మాట్లాడారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సలహాలు, సూచనల మేరకు కులమతాలకు అతీతంగా దేశానికి విశిష్టసేవలు అందించిన జాతీయ నాయకులు అంబేద్కర్, జ్యోతిరావుపూలే జయంతులు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక బెజవాడ గార్డెన్స్‌లోని అగ్నికులక్షత్రి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసే జయంతి కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు, అంబేద్కర్ వాది విజయవాడ రైల్వే డిఎస్‌పి మొకా సత్తిబాబు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ ఛైర్మన్ జి. చంద్రరావు, ఎంఎ సిరాజ్దీన్, ఎం. సుబ్బారావు, బి. బలరాం, పి. డేవిడ్‌రాజు, ఎల్. వెంకన్నబాబు, బి. జోజి, తదితరులు పాల్గొన్నారు.

# పేద వధువుకి "గుణ్ణం" వితరణ



ఆలమూరు : ఆలమూరు మండలం, సంధిపూడి గ్రామానికి చెందిన పేద దివ్యాంగుడైన గుత్తుల శ్రీనివాసు, మేరీ కుమారీల దంపతుల కుమార్తె లక్ష్మి అర్చన వివాహ సందర్భంగా గుమ్మిలేరు గ్రామానికి చెందిన వైయస్సార్‌సిపి సీనియర్ నాయకుడు "గుణ్ణం రాంబాబు" వధువుకి వివాహ కానుకగా మంగళ సూత్రములు, పట్టుచీర, బియ్యం మరియు స్వీట్స్ అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల వైస్ ఎంపిపి గుత్తుల శ్రీనివాస్ సంధిపూడి మదర్ యూత్ సభ్యులు తోట వెంకటేశ్వర్లు, వాసా కాశీ విశ్వనాధం, తోరాటి వెంకటస్వామి, మోటిపల్లి ప్రసాద్, ముప్పిన కాశీకృష్ణ, శెట్టిబలిజ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బైపీసీలో రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించిన బెక్కం అబినవ్య శ్రీ



అన్నవరం/తొండంగి: తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంకు చెందిన బెక్కం అబినవ్య శ్రీ ఇంటర్ మీడియట్ బైపీసీ ద్వితీయ సవంత్సరంలో రాష్ట్ర మూడవ ర్యాంక్ సాదించింది. బైపీసీలా 988 మార్కులు సాధించి రాష్టంలో పది ర్యాంక్‌లా మూడవ ర్యాంక్‌గా బెక్కం అబినవ్య శ్రీ నిలిచింది. శ్రీ ప్రకాష్ పాయకరావుపేటలా ద్యితియ సంవత్సరం చదువుతున్న అబినవ్య శ్రీ బెక్కం మురళికృష్ణ . వెంకటలక్ష్మి దంపతులు కుమార్తె బెక్కం అబినవ్య శ్రీ రాష్ట్ర ముడవ ర్యాంక్ సాదించినందుకు గ్రామపెద్దలు, గ్రామస్తులు . శ్రీ ప్రకాష్ యజమాన్యం అబినందనలు తెలిపారు

# ప్రత్యేక హోదాకై సత్యదేవునికి ప్రత్యేక పూజలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో స్దానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాష్టానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి పార్టీకి చెందిన ఎంపీలు గత వారం రోజులుగా ఢిల్లీలో చేస్తున్న ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నవరంలో కొండదిగువన తొలిపావంచ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్య దేవుని పాదాల వద్ద ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా రావాలని కోరుకొంటూ కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం టౌన్ అధ్యక్షుడు రాయవరపు. భాస్కర రావు, బిఎస్వీ.ప్రసాద్, సరమర్ల. మోషేరావు, బత్తుల.రవికుమార్, కొండపల్లి. అప్పారావు, దారా.వెంకటరమణ, బండారు. అర్జునరావు, గణేశుల.బాబ్జి, బొబ్బిలి. వెంకన్న, యాళ్ళ.రమణ, కాంద్రకోట.రాజు, నారాయణ రావు, కొత్తపల్లి.శ్రీను, చల్లా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హోదాకోరుతూ వామపక్షాల నిరసన

కాకినాడ : రాష్ట్రానికి ప్రత్యేక హోదాకల్పించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, సిపిఎం నాయకులు దువ్వా శేషుబాబ్జి మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైయందన్నారు. కేంద్రలో భాజాపా ప్రభుత్వం విభజన హామిలు, ప్రత్యేక హోదా అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. హోదా ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈకార్యక్రమంలో వామపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలందరికీ.. ప్రభుత్వ గృహాలు

## ఎమ్మెల్యే వాసుపల్లి




విశాఖపట్నం : అర్హులైన పేదలందరికీ గృహాలు అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. మధురవాడలో భారీగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లుగా ప్రకటించారు. గృహ నిర్మాణాలకు భారీగా ఖర్చు అవుతున్నా ప్రభుత్వ వెనుకంజ వేయడంలేదని స్పష్టం చేశారు. అన్ని రకాల మౌలిక వసతులతో అద్భుతంగా నిర్మిస్తామన్నారు. ఇళ్లకోసం దళారులను ఆశ్రయించవద్దన్నారు. కొత్తగా 1648 మందికి కొత్తపెన్షన్లు అందించారు. జీవిఎంసీ కమిషనర్ హరినారాయణ్ మాట్లాడుతూ దక్షిణంలో ఎక్కువ పెన్షన్లు మంజూరుచేయడం జరిగిందన్నారు. వాసుపల్లి నిర్వహించే ప్రజా దర్బార్లోనే ఎక్కువ ధరఖాస్తులు వచ్చాయని, ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెన్షన్లు మంజూరుకోసం ఎక్కువగా శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, ఎపిడి నాగమణి, బొట్టా పరదేశీయాదవ్, బాపూ ఆనందం, డొకర రమణ, బుచ్చా రామురెడ్డి, చిన రెహమాన్, డాక్టర్ చక్రవర్తి, ఒ. తాతాజీ, రామారెడ్డి టిడిపీ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు



గురువారం విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సమావేశం అర్బన్ జిల్లా టిడిపి అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు సత్యనారాయణ మూర్తి, పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు), వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రోత్సాహంలో జర్నలిస్టు పిల్లలకు అవకాశం:

## కలెక్టర్ మిశ్రా హామి



కాకినాడ : తూర్పుగోదావరిజిల్లాలోని అన్ని ప్రయివేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో 20 మంది జర్నలిస్టుల పిల్లలకు ప్రోత్సాహ పథకంలో అవకాశం కల్పిస్తామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా హామి ఇచ్చారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ ఈ మేరకు గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారు.జర్నలిస్టు పిల్లలకు 50శాతం రాయితీ ,ఇంటర్ మీడియట్ విద్యార్థులకు ప్రోత్సాహం పథకం అమలుపై ఆదేశాలు జారీచేస్తామన్నారు.యూనియన్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు అల్లుమల్లు ఏలియా, ఎస్‌కె .సలీమ్ మాట్లాడుతు గతంలో జిల్లాలో 10 మంది జర్నలిస్టు పిల్లలకు అవకాశం కల్పించే వారని ప్రస్తుతం15 మంది పిల్లలకు అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరామన్నారు. ఈ ఏడాది నుండి 20మంది జర్నలిస్టు పిల్లలకు ప్రోత్సాహంలో అవకాశం కల్పిస్తామని కలెక్టర్ హామి ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ,జెఎఫ్ సిటి అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డా॥ బి.ఆర్. అంబేద్కర్




ఆలమూరు : ప్రపంచ మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డా॥ బి.ఆర్. అంబేద్కర్ అని జాతీయ మాల మహానాడు అధ్యక్షులు ఎ.కె.భీమారావు అన్నారు. యువపారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు సౌజన్యంతో మండల కేంద్రం, ఆలమూరులోని అంబేద్కర్ విగ్రహానికి శ్లాబ్ (డూమ్) నిర్మించారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ 127వ జయంతిని పురస్కరించుకుని గురువారం జై భీమ్ మాల సంఘం, ఆలమూరు వారి ఆధ్వర్యంలో శ్లాబ్ ఆవిష్కరణా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచదేశాల వారు భారతదేశాన్ని చిన్నచూపు చూస్తున్న తరుణంలో భారతదేశం మేధావులకు కరువు లేదని డా॥ బి.ఆర్. అంబే ధ్కర్ నిరూపించారు. భారతదేశానికి దశదిశ నిర్దేశించిన మహనీయుడు డా॥ బి.ఆర్. అంబే ధ్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నాయకులు బండారు శ్రీను, దాత వంటిపల్లి పాపారావు, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), జెడ్‌పిటిసి దండంగి మమత, వంటిపల్లి సతీష్, సర్పంచ్ గంధం బంగారు బాబు, డా॥ ఓ.రామకృష్ణ, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, నిర్వహణా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో భారత రెజ్లర్ల పతకాల 'పట్టు'

## రాహుల్ అవారే, సుశీల్‌కుమార్‌లకు బంగారు పతకాలు

గోల్డ్‌కోస్ట్: కామన్వెల్త్ గేమ్స్‌లో భారత రెజ్లర్లు పతకాల పట్టు పడుతున్నారు. లిఫ్టర్లు, షుటర్లను స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. పురుషుల ఫ్రిస్టయల్ 57కేజీల విభాగంగా రాహుల్ అవారే బంగారుపట్టు పట్టాడు. ఫైనల్లో కెనడా ప్లేయర్‌ను చిత్తు చేశాడు. 3-1 స్కోర్‌తో విజయం సాధించాడు. మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. ఆరంభం నుంచే రాహుల్‌కు తిరుగులేకుండా పోయింది.

మరో భారత స్టార్ రెజ్లర్ బబితా కుమారి కామన్వెల్త్ గేమ్స్‌లో సిల్వర్ సాధించింది. మహిళల 53కేజల ఫ్రిస్టయిల్ ఈవెంట్‌లో బబిత వరుస విజయాలతో కేకపెట్టించింది. అయితే ఫైనల్ పోరులో బబిత తడబడింది. కెనడా ప్లేయర్ డైనావీకర్ చేతిలో 1-3 తేడాతో ఓడిపోయి రనరప్‌గా నిలిచింది.

మహిళల 76కేజీల ఫ్రిస్టయిల్ రెజ్లింగ్‌లోనూ ఇండియా జెండా రెపరెపలాడింది. భారత రెజ్లర్ కిరణ్ మూడోస్థానంలో నిలిచారు. మార్షిషన్ ప్లేయర్‌ను చిత్తు చేసి కాంస్యం సాధించింది.

**రెజ్లర్ సుశీల్‌కుమార్‌కు గోల్డ్ మెడల్**

ఇండియన్ రెజ్లర్ సుశీల్ కుమార్ కామన్‌వెల్త్ గేమ్స్‌లో మరో గోల్డ్ మెడల్ గెలిచాడు.

74 కేజీల ఈవెంట్‌లో సుశీల్ తన ప్రత్యర్థిని కేవలం 80 సెకన్లలో ఓడించడం విశేషం. ఫైన్లో సౌతాఫ్రికాకు చెందిన జోహ్నెస్ బోథాపై సుశీల్ విజయం సాధించాడు. ఈ గేమ్స్‌లో ఇండియాకిది 14వ గోల్డ్ మెడల్. ఓవరాల్‌గా 29 మెడల్స్ భారత్ ఖాతాలో ఉన్నాయి. ఈ విజయంతో సుశీల్ మెడల్స్ రికార్డు మరింత మెరుగైంది. ఒలింపిక్స్‌లో బ్రాంజ్, సిల్వర్ మెడల్.. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో గోల్డ్ మెడల్, కామన్వెల్త్ గేమ్స్‌లో మూడు గోల్డ్ మెడల్స్, ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్‌గా సుశీల్ నిలిచాడు.

# ప్రపంచ నంబర్‌వన్‌గా కిదాంబి శ్రీకాంత్

దిల్లీ: భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ చరిత్ర సృష్టించాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య(బీడబ్ల్యూఎఫ్) తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో 25 ఏళ్ల శ్రీకాంత్ నంబర్‌వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

గాయం కారణంగా గత ఏడాది అక్టోబరులో శ్రీకాంత్ నంబర్‌వన్ ర్యాంకును అందుకోలేకపోయాడు. కామన్వెల్త్ క్రీడల్లో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో భారత్ విజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించిన శ్రీకాంత్ 76,895 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. 77, 130 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న విక్టర్ అలెక్సన్(డెన్మార్క్) 1,660 పాయింట్లు కోల్పోయి 75,470తో రెండో స్థానానికి పడిపోయాడు. 52 వారాల వ్యవధిలో అత్యుత్తమ 10 టోర్నీల ప్రదర్శన ఆధారంగా బీడబ్ల్యూఎఫ్ ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. గత ఏడాది ఇండోనేషియా, ఆస్ట్రేలియన్, డెన్మార్క్, ఫ్రాన్స్ ఓపెన్ సిరీస్‌లు గెలుచుకున్న శ్రీకాంత్ నవంబరులో ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే.

కంప్యూటరైజ్డ్ ర్యాంకింగ్ పద్ధతి లేనప్పుడు 1980లో ప్రకాశ్ పదుకొణె నంబర్‌వన్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఇన్నాళ్లకు మరో భారత క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ ఆ ఘనతను అందుకున్నాడు. 2015లో మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ నంబర్‌వన్ ర్యాంకు సాధించిన సంగతి తెలిసిందే. తాజా ర్యాంకింగ్స్‌లో పీవీ సింధు మహిళల సింగిల్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది.



# అప్పన్న చందనం అరగదీత కార్యక్రమం ఆరంభం

- 18న చందనోత్సవం
- గంధపు చక్కలను ఏర్పాటు చేసిన అర్చకస్వాములు
- పాల్గొన్న ఆలయ ఇన్‌చార్జి, ప్రధాన అర్చకస్వాములు
- అంతరాలయంలో మంత్రి గంటా ప్రత్యేక పూజలు
- స్వామి నిజరూప దర్శనానికి ఏర్పాట్లు



సింహాచలంః అప్పన్న చందనోత్సవం ఈ నెల 18 న జరగనున్న నేపథ్యంలో చందనోత్సవం రోజున స్వామి నిజరూపదర్శనం అనంతరం స్వామికి కొత్తచందనంతో పూత పూయడం ఆనవాయితి. అందుకు అవసరమైన చందనం సిద్ధం చేయటానికి గంధపు చెక్కలను అరగదీసే కార్యక్రమం సింహగిరిపై అంభరంగా ఆరంభమైనది. ముందుగు ఆలయ ఇన్‌చార్జి, ప్రధాన అర్చకస్వామి గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు మొదటివిడతగా సమర్పించు చందనమునకు సిద్ధంచేసిన గందపు చెక్కలను స్వామి అంతరాలయంలో ప్రత్యేకపూజలు చేసి ఆ చెక్కలను అర్చక స్వాములు వైదికులు బేడా మండపం వద్ద గల చందనం అరగదీసే రాయిపై మొదటి చెక్కను గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు అరగదీసి ఈ కార్యక్రమం ప్రారంభించారు . అనంతరం అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు స్వామిదర్శనం చేసుకొని గంధంచెక్కను అరగదీసి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు .అనంతరం మంత్రి గంటా శ్రీనివాసరావు అప్పన్నకి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం గంధంచెక్కని అరగదీసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటుగా దేవస్థానం ఈ ఓ కె.రామచంద్రమోహన్ గంధం అరగదీత కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గ ఇంచార్జి విజయబాబు, విజేఎఫ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, స్థానిక టిడిపి నాయకుడు పాశర్ల ప్రసాద్, టిడిపి నాయకులు కర్రి స్వామి, పిసిని వరాహ నరసింహం, లంక సత్తిబాబు, ఇతర టిడిపి నాయకులు, అర్చకస్వాములు, ఇతర దేవస్థాన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు..

## మిథలీ సేన ఘన విజయం

నాగ్‌పూర్: మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్ మహిళా జట్టుతో జరిగిన చివరిదైన మూడో వన్డేలో మిథాలీ సేన ఘన విజయం సాధించి సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంది.

విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన మూడో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అమీ ఎలెన్ జోన్స్ 94 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ చేజార్చుకుంది. భారత బౌలర్లలో ఝులన్ గోస్వామి, రాజేశ్వరి గైక్వాడ్, దీప్తి శర్మ, పూనమ్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అనంతరం 202 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 45.2 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. ఓపెనర్ స్మృతి మందన 53 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్ కాగా, కెప్టెన్ మిథాలీ రాజ్ 74, దీప్తి శర్మ 54 పరుగులతో జట్టుకు భారీ విజయాన్ని అందించారు.

మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ విజయభేరి మోగించగా, రెండో వన్డేను ఇంగ్లండ్ గెలుచుకుంది. సిరీస్‌లో చివరిదైన మూడో వన్డేలో భారత్ ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది.

బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించిన దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించగా, స్మృతి మందనకు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు లభించింది.

# ప్రత్యేక హోదా.. 5కోట్ల మంది ప్రజల ఆకాంక్ష

- భారత రాజ్యాంగం మాకు వర్తిస్తుందా? లేదా?
- పార్లమెంట్‌లో చేసిన చట్టాన్ని ఎందుకు ఆమోదించరు?...
- అఖిలపక్ష నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి బొత్సా సత్యన్నారాయణ



విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలనేది యూవత్ రాష్ట్రంలోని ఐదు కోట్లమంది ఆకాంక్ష అని, దానిని విస్మరించడం వెనుక మీ ఆంతర్యం అర్థం కావడం లేదని వైఎస్‌ఆర్ సిపీ ముఖ్య నాయకుడు, మాజీ మంత్రి బొత్సా సత్యన్నారాయణ అన్నారు. నగరంలోని జీవీఎంసి కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద గురువారం జరిగిన అఖిలపక్ష నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా ప్రసంగించారు. ఆనాడు రాష్ట్రాన్ని విభజించినప్పుడు పార్లమెంట్‌లో చేసిన చటాలను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. గతంలో పార్లమెంట్ చేసిన చట్టాలను మీరు విస్మరించి వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు రాజ్యాంగం వర్తించదా? అని ఆయన ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల పాటు కేంద్రంలో పదవు అనుభవించి నేడు హోదాపై మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుల తీరు అందరినీ ముక్కున వేలు వేసుకునేలా చేస్తోందన్నారు. కేంద్రంలో మంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు నిన్న మొన్న మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలులో ఉందా? అని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.

తెలుగుదేశం పార్టీ ఎన్ని మాటలు మార్చినా తమ పార్టీది మాత్రం ఒకే మాట అన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక హోదా మాత్రమే శరణ్యమన్నారు. దానిని సాధించేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బొత్స తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ముఖ్య నాయకులు సి.హెచ్. నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఆసన్నమైంది.

ఇప్పటికే డిసిఐ, స్టీల్ ప్లాంట్ కార్మికు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే అన్నారు.

విభజన హామీలను సాధించడం కోసం, విభజన చట్టంలోని ప్రతి అంశాన్ని సాధించడం కోసం జరిగే ఈ పోరాటంలో పాల్గొన్న అందరికీ ఆయన శభాకాంక్షలు తెలిపారు. కేంద్రంపై వత్తిడి పెంచేందుకు ఈ నెల 16వ తేదిన జరగనున్న నిరసన కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

ఆ రోజు రాత్రి 7 గంట నుండి 7.30 నిమిషాల దాకా జరిగే ఈ నిరసనతో తెలుగుదేశం, బీజేపీ పార్టీలకు కనువిప్పు కలగాని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నగర వైసీపీ అధ్యక్షుడు మళ్ళ విజయ ప్రసాద్, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు తైనాల విజయ కుమార్ , వైసీపీ సమన్వయ కర్త కోలా గురువులు, జాన్ వెస్లీ, షరీఫ్, గుడివాడ అమర్ నాథ్, నగర వైసీపీ మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, ఫరూఖీ, రవి రెడ్డి, సీపీఎం నాయకుడు గంగారావు, అర్ ఎస్ వి కె కుమార్, పద్మనాభ రాజు, బోట్టా ఈశ్వరమ్మ, లోక్ సత్తా నాయకుడు ఎమ్ ఎస్ ఎన్ మూర్తి తదితరులంతా పాల్గొన్నారు.

# త్వరలో మినుము.. పెసల కొనుగోలు కేంద్రాలు

## విజయనగరం జిల్లా కలక్టర్ వివేక్‌యాదవ్



విజయనగరం: మినుములు, పెసల కనీస మద్ధతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా కలక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరను రైతులు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా 2017-18 రబీపంట కాలంలో రైతులు పండించిన ఈ పంటలకు మినుములు క్వింటాళ్ళు 5,400 రూపాయలు, పెసలు క్వింటాళు ్ళ 5,575 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లు రైతులనుంచి పంటను కొనుగోలు చేసేందుకు వారం రోజుల్లో గంట్యాడ, బొబ్బిలిలో కేంద్రాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు తమ పంట దిగుబడులను స్థానిక ధృవీకరణ పత్రాన్ని సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా పొంది మండల వ్యవసాయ అధికారితో ధృవీకరించుకుని కొనుగోలు కేంద్రాల వద్ద సమర్పించాలని ఎటువంటి సమస్యలు ఉన్నా సంబంధిత స్థానిక తహసిల్దార్ సంప్రదించాలని ఆయన తెలిపారు.

# 16న ఏపీ బంద్...



అమరావతి: ఈనెల 16వతేదీన ఏపీ బంద్‌కు వామపక్ష పార్టీలు, ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపునిచ్చింది.

ఈమేరకు ప్రత్యేక హోదా సాధన సమితి నాయకుడు చలసాని శ్రీనివాస్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ... 16వతేదీన బంద్‌కు పిలుపునిస్తున్నామని, అయితే... అత్యవసర సేవలకు బంద్ నుంచి మినహాయింపునిస్తున్నామన్నారు. అలాగే బంద్‌లు చేయాలని మా కోరిక కాదు... ప్రజల కోసం రోడ్డెక్కుతున్నాం.. అని ఆయన అన్నారు.

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా బంద్‌కు పిలుపునిస్తున్నామని, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీక్ష ఉందన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని లెఫ్ట్, హోదా సాధన సమితి పిలుపునిచ్చింది.




# డీసెట్ గడువు పెంపు



అమరావతి : డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీసెట్) గడువు ఈ నెల 24 వరకు పెంచుతున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. విలేకరులతో మాట్లాడుతూ.. నిజానికి డీసెట్ దరఖాస్తుల గడువు గురువారంతో ముగిసిందని, కానీ విద్యార్థుల నుంచి వచ్చిన ఒత్తిడి మేరకు గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ్సర ప్రీక్షా ఫ్లితాలు గురువారం విడుదల కానున్నాయి. ఈ క్రమంలోనే డీసెట్ పరీక్ష గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ డీసెట్‌కు అందిన దరఖాస్తులు 31,610. ఆన్‌లైన్‌లో ఈ నెల సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

# మే 1 నుంచి కొత్త ఓటర్ల నమోదు

హైదరాబాద్ : మే 1నుంచి 31 వరకు 18 ఏండ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ముఖ్య ఎన్నికల అధికారి రజత్‌కుమార్ ప్రకటించారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో 24 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుపై అధికారులతో సమావేశమయ్యారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, కంటోన్మెంట్ బోర్డు సీఈవో చంద్రశేఖర్, అడిషనల్ కమిషనర్ కెనడీ, జోనల్ కమిషనర్లు హరిచందన, రఘుప్రసాద్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈవో రజత్‌కుమార్ మాట్లాడుతూ 2018 జనవరి 1వ తేది వరకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేరిపించాలని స్పష్టం చేశారు. ఈ నెల 15 నుంచి 30 వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల నియామకం, శిక్షణ, ఇతర ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com

# ఆనంద నగరాల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట






అమరావతి : ఆనంద నగరాల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తూ ప్రపంచ స్థాయి అమరావతి రాజధానిని సంతోష నగరాల జాబితాలో ఉంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని చేసేందుకు ఇటువంటి శిఖరాగ్ర సమావేశాలను నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. గురువారం గుంటూరు జిల్లా మంగళగిరిలో గల సీకే కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 3వ రోజు ఆనంద నగరాల సదస్సు-2018 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రపంచ సంతోష నగరాల సదస్సును గత మూడు రోజులుగా అమరావతి రాజధానిలో నిర్వహించామన్నారు. దేశంలో మొదటిసారిగా అమరావతిలో ఆనంద నగరాల సదస్సును నిర్వహించామన్నారు. గత మూడు రోజులుగా దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులు ఆనంద నగరాల సదస్సులో పాల్గొని ప్రజల సంతోషాలపై మాట్లాడటం జరిగిందన్నారు.సంతోషమనేది కొన్ని ఫ్యాక్టర్స్‌తోటి ప్రజలకు లభిస్తుందన్నారు. ప్రతి నగరంలో ఇవాళ్ల పొల్యూషన్ ఉంటుందని దీంతో సంతోషం ఉండకుండా పోతుందన్నారు. అమరావతికి వస్తే పొల్యూషన్ లేకుండా ఆనందంగా జీవించవచ్చన్నారు. అమరావతి మంచి ప్రాంతమని, రుచికరమైన భోజనం లభిస్తుందన్నారు. ఈ మూడు రోజుల తరువాత ఎవరి ప్రాంతాలకు వారు ఆనందంగా వెళ్లిపోతామన్నారు. భారతదేశంలో ప్రజలు ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు ఉంటుందని అదే తరతరాలుగా భారతీయులకు లభిస్తున్న వారసత్వంగా తెలిపారు. ప్రతి ఒక్కరు పాజిటివ్‌గా ఆలోచిస్తే ఆనందంగా ఉండగలుగుతారన్నారు. ప్రపంచంలో ఎక్కువగా సింగపూర్ దేశంలో నివసించడానికి ప్రజలు ఆసక్తి చూపుతారని దానికి కారణం అక్కడ మెరుగైన వసతులు అందుబాటులో ఉండడమేనన్నారు. అదే తరహాలో ఫిన్‌ల్యాండ్ , నెదర్‌ల్యాండ్స్ దేశాలు కూడా ఈ కోవలోకే చేరతాయన్నారు. సమస్యలను అవకాశాలుగా మలుచుకుని రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా రాజధాని లేని రాష్ట్రానికి రాజధాని నిర్మాణం కోసం ఒక పిలుపునిస్తే రైతులు ముందుకు వచ్చి 35 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. అక్కడ నుంచి రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా పాలన ప్రారంభమై ముందుకు వెళ్లుతున్నామన్నారు.




ఆనంద నగరాల సదస్సులో 300 మంది డెలిగేట్స్‌లో 120 మంది విదేశాల ప్రతినిధులు, 15 దేశాల నుంచి ముఖ్యంగా సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్‌ల్యాండ్, కోస్టారికా, భూటాన్, స్పెయిన్ తదితర దేశాల నుంచి వచ్చారన్నారు. ఆనంద నగరాల సదస్సులో ప్రజల సంతోషం కోసం గత మూడు రోజులుగా డెలిగేట్స్ అనేక విధాలుగా సూచనలు చేశారన్నారు. ముఖ్యంగా 6 అంశాలపై ముఖ్యమైన సిఫార్సులు ఉన్నాయన్నారు. సౌకర్యాల కల్పన వాతావరణం, గుడ్ గవర్నెస్ తదితరమైన అంశాలు ఉన్నాయన్నారు. సౌకర్యాలు లేకపోతే ఏ నగరంలోనైనా ఉండలేమని, సౌకర్యాల కల్పన ఆ నగరాల సంస్కృతి, వారసత్వాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. సంతోషం అనేది వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా ఉంటుందని ప్రపంచంలో ఉన్న ధనికులంతా సంతోషంగా ఉన్నారని చెప్పలేమని అలాగే పేదవారంతా సంతోషంగా లేరని చెప్పలేమన్నారు. ఇటీవల మా ప్రాంతానికి వెళ్లినప్పుడు కొన్ని విషయాలు మా దృష్టికి వచ్చాయని, పగలంతా శారీరక శ్రమ చేసినా ప్రజలు సాయంత్రం దేవాలయంలో 30 నిమిషాల పాటు భజనలు చేయడంతో తాము చేసిన శారీరక శ్రమను మర్చిపోయి సంతోషాన్ని పొందుతున్నారన్నారు. సంతోషం పొందడానికి శారీరకంగా, మానసికంగా ఉంటే సంతోషం వస్తుందన్నారు.

సంతోష నగరాల సదస్సులో అనేక సంస్థలు భాగస్వామ్యులు అయ్యాయని తెలిపారు. సింగపూర్ నగరం మన అమరావతి రాజధానికి బృహత్తర ప్రణాళికను అందించడం జరిగిందన్నారు. రాజధాని నిర్మించడం అంటేనే పెద్ద సవాళ్లని, విభజనకు పూర్వం హైదరాబాదులో సైబరాబాద్ పేరుతో బ్రౌన్ ఫీల్ట్ సిటీని నిర్మించిన అనుభవం ఉందన్నారు. విభజన అనంతరం సొంతగడ్డపై అడుగుపెట్టిన తొలిరోజుల్లో బస్సు నుంచే పాలన ప్రారంభించానని తర్వాత రాజధాని నిర్మాణానికి భూముల కోసం ఒక పిలుపుతో రైతులు ముందుకొచ్చి 35 వేల ఎకరాల భూములు ఇచ్చారన్నారు. ఈ చర్చల ద్వారా అందరూ రాజధాని నిర్మాణానికి అవసరమైన విలువైన సూచనలు, సలహాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

భారతదేశంలో తొలిసారి ఆనంద నగరాల గురించి చర్చ అమరావతిలో జరగటం మంచి పరిణామమని ఇప్పటికే మేము రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రాంతాలలో ఆనందదాయక కార్యక్రమాలను ప్రజలు సంతోషంగా గడపడానికి నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలో నివాసయోగ్యమైన సంతోష నగరాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నగరాన్ని తీర్చిదిద్దడానికి ఇలాంటి సదస్సులు వేదికగా ఉపయోగించుకుంటామన్నారు. నూతన అవిష్కరణలకు రాజధానిలో ప్రాముఖ్యం ఇస్తామని, మూడు రోజుల సదస్సులో పిచ్ కాంపిటేషన్స్ వల్ల మెరుగైన సదుపాయాలు ప్రజలకు కల్గించటానికి అవకాశం ఉందన్నారు.

పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యుత్తమ నగరాలను సందర్శించి వారు అనుసరించిన ఉత్తమ విధానాలను అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్నామన్నారు. 27 వేల మందికి పైగా రైతులు అమరావతి నిర్మాణంలో ప్రత్యక్ష భాగస్వాములుగా ఉన్నారన్నారు.

ఆనంద నగరాల సదస్సు కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్, విజయవాడ నగర మేయర్ కొనేరు శ్రీధర్, సిఆర్‌డిఎ కమీషనర్ చెరుకూరి శ్రీధర్, వివిధ దేశాల ప్రతినిధులు ,గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, సిఐఐ ప్రతినిధులు, దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు, రాజధాని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ తెలుగులో మాట్లాడాలి





మొదటి పేజి తరువాయి :

ప్రయోగశాలను ఈ భవనంలో ఏర్పాటు చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పక్కనే ఒక వేప మొక్కను నాటారు. అనంతరం ప్రయోగశాలను ప్రారంభించి, పరిశీలించి, యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తన కోసం వేచిచూస్తున్న విద్యార్థినుల వద్దకు నడచుకుంటూ వెళ్లారు. వారితో కాసేపు ముచ్చటించారు. ప్రతీ ఒక్కరూ ఇంటిలో తెలుగులోనే మాట్లాడాలన్నారు. కళాశాల ఎలా ఉందని విద్యార్థినులను అడిగారు. బాగా చదువకుకోవాలంటూ విద్యార్థినులకు సూచించారు. నేను కూడా ఇదే విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని, ఇప్పటి విద్యార్థినుల హాస్టల్ తాము చదువుకునే రోజుల్లో బాలురకు కేటాయించేవారన్నారు. రేసపువాని పాలెంలోని హాస్టల్‌లో తాను ఉండే వాడినని విద్యార్థినులతో తన కళాశాల రోజులను తెలియజేశారు.

కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి, శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు, కామినేని శ్రీనివాస్, మంత్రి సుజయ కృష్ణ రంగారావు, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు, కె.రామ మోహన రావు, సురేష్ చిట్టినేని ,డీన్ పి.హరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



**నేడు వర్సిటీ పాఠశాలను సందర్శించనున్న ఉపరాష్ట్రపతి... కంప్యూటర్ ప్రయోగశాలను ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ల ప్రారంభం**

శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఏయూ ఆంగ్ల మాధ్యమం కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ఎం.వెకయ్య నాయుడు పాల్గొంటారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ప్రయోగశాల, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌లను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులనుద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తారు.

# వర్ష బీభత్సం..

## - యూపీలో 15మంది - రాజస్థాన్‌లో 16 మంది మృతి

దిల్లీ: ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో బుధవారం రాత్రి భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా ఉత్తరప్రదేశ్‌లో 15 మంది ప్రాణాలు కోల్పోగా, రాజస్థాన్‌లో 16 మంది చనిపోయారు. దాదాపు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని సమాచారం. ఈ వర్షం ప్రభావంతో ఉత్తరప్రదేశ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత కట్టడమైన తాజ్ మహల్ ప్రవేశ ద్వారం వద్ద ఓ పిల్లర్ కుప్పకూలిపోయింది. దర్వాజా-ఈ-రౌజాగా పిలిచే దక్షిణం వైపు గేటుకు సంబంధించిన 12 అడుగుల మెటల్ పిల్లర్ పడిపోయింది. 40 నిమిషాల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్ష ప్రభావం తాజ్‌మహల్‌పైనా పడిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తాజ్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు.

నాటి భారీ వర్షం కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని బ్రజ్ ప్రాంతంలో 15 మంది చనిపోయారు. మరో 24 మంది గాయపడ్డారు. జౌన్‌పూర్ షాగంజ్‌లోని మసీదు పిల్లరు కూడా కూలిపోయింది. రాష్టంలో భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకూ 35 మంది చనిపోగా, 80శాతం పంటలు నష్టపోయాయని అధికారులు వెల్లడించారు. బాధిత ప్రజలకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

రాజస్థాన్‌లో కూడా నిన్న భారీ వర్షం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల రాష్ట్రంలో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. భరత్‌పూర్ ప్రాంతంలో అయిదుగురు చనిపోయారు. ధోల్‌పూర్ జిల్లాలో 11 మంది చనిపోగా అందులో అయిదుగురు చిన్నారులు ఉన్నారు. దాదాపు వంద మంది గాయాల పాలయ్యారు. వేలాది చెట్లు నేలకూలాయని, ఫోన్ లైన్లు పాడైపోయాయని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, వర్ష ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల నుంచి సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. ఇళ్లు కూలిపోవడంవల్లే చాలా మంది మరణించారని వెల్లడించారు.




